నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం జనవరి 22, 2024 w.navatelangana.com

ఎన్‌సీసీ విద్యార్థులకు 'ఏ' సర్టిఫికెట్ పరీక్ష

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ క్యాడెట్లకు సర్టిఫికెట్ 'ఏ' పరీక్షను నిర్వహించారు. వరంగల్ 10వ బెటాలియన్ సమక్షంలో హెచ్‌ఎం రంగారావు, ఎన్‌సీసీ విభాగం ఇన్‌చార్జ్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హవల్దార్ ఉమేష్‌పాస్తే క్యాడెట్లకు సర్టిఫికెట్ పరీక్షను నిర్వహించారు. రెండు సంవత్సరాల శిక్షణ పొందిన క్యాడెట్లకు డ్రిల్ పరీక్ష, మౌఖిక పరీక్ష, వ్రాత పరీక్ష నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు ఐక్యత, క్రమశిక్షణ పెంపొందించడంతోపాటు విద్యార్థుల చదువులు, ఉద్యోగావకాశాలకు దోహదం చేస్తుందన్నారు.



జీఎంపీఎస్ క్యాలెండర్ అవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను ఆదివారం అటవీ,పర్యాటక దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ-మురళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సలహాదారుడు ముక్కెర రామస్వామి, కడిదల కట్టస్వామి జిల్లా ఉపాధ్యక్షులు కవటి సారయ్య, గడ్డి రవి, జిల్లా సహా యకార్యదర్శి చందు మలేష్, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, గాజు యాకయ్య, పులిపాటి శ్రీనివాస్, కొమ్ము రాజు, కుండే రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

సీఎం సలహాదారులుగా వేం నరేందర్



- ఉమ్మడి వరంగల్‌లో హర్షం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

2004లో తొలిసారి మహబూబాబాద్ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డి వరంగల్ వెస్ట్ నియోజకవర్గం నుండి 2010లో జరిగిన ఉప ఎన్నికలో టిడిపి నుండి పోటీ చేసి ఓడిపోయారు. టిడిపి నుండి ఎమ్మెల్సీగా పోటీ చేసిన నేపథ్యంలో 'ఓటుకు నోటు' కేసుతో రేవంత్, వేం నరేందర్‌లపై తీవ్ర ఆరోపణలు రావడం తెలిసిందే. అనంతరం చాలా కాలం టిడిపిలోనే వుండి చివరకు రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. నాటి నుండి రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డిల మధ్య విడదీయరాని బంధమేర్పడింది. టిపిసిసి ఛీఫ్‌గా రేవంత్‌రెడ్డి ఎంపికైన నాటి నుండి టిపిసిసి ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తూ 'వేం' ఆయన కార్యక్రమాలను సమన్వయం చేస్తూ తెర వెనుకే వున్నారే తప్పా, తెర ముందుకు రాలేదు. ఎట్టకేలకు రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక 'వేం'ను వరించే పదవుల విషయంలో అనేక వూహాగానాలు వచ్చాయి. తుదకు సీఎం రేవంత్‌రెడ్డికి సలహాదారుగా కేబినెట్ హెూదాతో నియమించడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకుడిగా వున్న టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డికి సలహాదారుడిగా నియమిస్తూ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లాలో సర్వత్రా హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. గతంలో టిడిపిలో రేవంత్‌రెడ్డికి వెన్నంటి వున్న 'వేం' అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం రేవంత్‌రెడ్డి టిపిసిసి ఛీఫ్‌గా ఎన్నికవడంతో రాష్ట్రవ్యాప్తంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరిగే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయడంలో 'వేం' కీలక పాత్ర పోషించారు. తెర వెనుకే వుండి అన్నీ కార్యక్రమాలను చక్కదిద్దడంలో 'వేం' తనదైన శైలిలో దూసుకు పోయారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ రాజకీయాల్లో రేవంత్‌రెడ్డి రాణించడానికి 'వేం' కూడా ఒక కారణంగా చెబుతారు. శాసనసభ ఎన్నికల్లోనూ 'వేం' తాను పార్టీ టికెట్ ఆశించకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం కార్యక్రమాలను సమన్వయ పరిచి పార్టీ విజయతీరాలకు చేరడంలో తనవంతు కృషి చేశారు. ఎన్నికల అనంతరం టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి సీఎంగా ఎన్నికవడంతో 'వేం'కు కీలక పదవి దక్కుతుందని సర్వత్రా ప్రచారం జరిగింది.

'వేం' నియామకంతో ఉమ్మడి వరంగల్‌లో హర్షం

టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారులుగా కేబినెట్ హెూదాతో నియమించడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎంతో 'వేం'కు వున్న అనుబంధం నేపథ్యంలో సీఎంను నేరుగా కలిసే అవకాశం లేని వాళ్లు చాలా మంది 'వేం'ను కలుస్తుండడం గమనార్హం. ఏదేమైనా 'వేం' నియామకంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరింత ప్రాధాన్యత పెరిగిందనడంలో సందేహం లేదు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో జన్మించిన వేం నరేందర్‌రెడ్డి టిడిపిలో చేరి రాజకీయ ఆరంగేట్రం చేశారు. 2004లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప జనతా పార్టీ అభ్యర్థి జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిపై 3,263 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనతికాలంలోనే అటు టిడిపిలో, ఇటు చట్టసభల్లో 'వేం' మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. వివాద రహితుడిగా, మృదుబాషిగా 'వేం'కు పేరుంది. అన్ని రాజకీయ పార్టీ నేతలతో సత్సంబంధాలు నెరిపే 'వేం' కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుండడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి.



ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె : కార్మిక సంఘాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఆదివారం ఎల్బీనగర్ లోని ఐఎఫ్టీయూ కార్యాలయంలో గంగుల దయాకర్ అధ్యక్షతన ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ కార్యదర్శి గన్నారపు రమేష్, ఐఎన్టీయూసీ నాయకులు పుల్లా రమేష్, తదితరులు మాట్లాడుతూ రైతాంగాన్ని ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో నమ్మించి మోసగించిన బీజేపీ పది సంవత్సరాల నుండి అధికారం చెలాయిస్తుందని మండిపడ్డారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వరంగల్ జిల్లాలో అన్ని కార్మిక సంఘాలు కలిసి పోరాడుతా యన్నారు. జనవరి 26న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు నిరసన ర్యాలీ ఉంటుందని, జనవరి 30, 31వ తేదీలలో యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇస్తామని, ఫిబ్రవరి 8న అన్ని కార్మిక సంఘాలతో వరంగల్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పాశం రవి యాదవ్, నర్ర ప్రతాప్, జగదీశ్వర్, ఇనుముల శ్రీనివాస్, గ్యానోధర్, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



పీడిత ప్రజల పోరాటాలో 'లెనిన్'

నవతెలంగాణ -మట్టేవాడ

ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాల దోపిడీ ఉన్నంతవరకు లెనిన్ పీడిత ప్రజల పోరాటాల్లో స్థిరంగా ఉంటాడని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అన్నారు. నగరంలోని ఖిలా వరంగల్ జన్మభూమి జంక్షన్ ఏరియాలో లెనిన్ శత వర్ధంతి సభను నిర్వహిం చారు. రాచర్ల బాలరాజు పాల్గొని మాట్లాడుతూ రష్యాలో పెట్టుబడుదారి దోపిడికి, జారిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెనిన్ కార్మిక వర్గ నాయకత్వంలో పోరాటాలు నిర్మించి 1917లో విప్లవం తీసుకువచ్చాడన్నారు. ఏడు సంవత్సరాల నిరంతర ఉద్యమాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించి 1924లో రష్యాను సోషలిస్టు దేశంగా తీర్చిది ద్దాడన్నారు. బ్రిటన్ ఫ్రాన్స్ జర్మనీ దేశాలు తీసుకువచ్చిన మొదటి ప్రపంచ యుద్ధం సమ యంలో వలస దేశాల తరఫున నాయకత్వం వహించాడని తెలిపారు. మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం హిందూ ఫాసిస్టు విధా నాలను అమలు చేస్తూ మతాచారాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నదని అన్నారు. ఇందుకు అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్టాపనే నిదర్శనం అన్నారు. ఐఎఫ్టియూ నగర కార్యదర్శి జన్నారం రాజేందర్, నాయకులు శంకర్, బన్న నర్సింగం, రాజలింగం, ఎండి అక్బర్, హరిబాబు, వీరన్న, మన్నె కరుణాకర్ పాల్గొన్నారు.



చెన్నారావుపేట :ప్రథమ సోషలిస్టు విప్లవ సారథి లెనిన్ 100వ వర్ధంతిని ఆదివారం మండల పరిధిలో ఎంసీపీఐ (యూ) మండల కార్యదర్శి జన్ను రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్ర ప టానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటిసారి ఆకలి, పేదరికం, మతం, వర్ణ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని రష్యాలో సాధించిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ అని కొనియాడారు . ఆయన ఆశయ సాధనకు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ మతతత్వ రాజకీయాలు తిప్పికొట్టాలి

- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణా - మట్టెవాడ



కేంద్రంలోని బిజెపి మతతత్వ రాజకీయ లను తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రామస్వామి పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక,కర్షక రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. కార్మిక, కర్షక రైతులను వెనుకకు నెట్టేసి బడా పెట్టుబడుదారులను ముందుకు తీసుకువస్తూ కార్మిక, రైతాంగ పొట్ట కొడుతున్నారని అన్నారు. బీజేపీ మత రాజకీయాలను తిప్పి కొట్టేందుకు, కార్మికులు, రైతులు ప్రజలందరినీ చైతన్యం చేసేందుకు అన్ని కార్మిక సంఘాలతో దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునిచ్చారని అన్నారు. ఇందులో భాగంగా కరీమాబాద్ ఏరియాలో సీఐటీయూ కమిటీ విస్తృత ప్రచారం చేసి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దూరి రవీందర్, మార్గం కిరణ్, ఉడుత మల్లేశం, ఇదిగాని లక్ష్మి, ఎస్కె మహబూబ్ పాషా, అడుప రాజ్ కుమార్, ఎస్.కె ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

యువ జ్యోతి యూత్ అధ్యక్షుడిగా ప్రశాంత్

నవతెలంగాణ - చెన్నారావుపేట



మండల పరిధి పాత మగ్దుంపురం గ్రామంలో యువ జ్యోతి యూత్ నూతన అధ్యక్షుడిగా గద్దల ప్రశాంత్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షుడిగా చెరిపెల్లి రాజు, ఉపాధ్యక్షులు మాదాసి దేవేందర్, కార్యదర్శిగా వేల్పుల శ్రీకాంత్, సలహాదారులుగా జన్ను రమేష్,ప్రధాన కార్యదర్శిగా మాదాసి రమేష్, ముఖ్య సలహాదారుగా గుర్రం స్వామి,ప్రచార కార్యదర్శి ఎండి ఫిరోజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

'లెనిన్' ఆలోచనలు సజీవం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మట్టెవాడ





మార్క్సిస్టు మహోపాధ్యాయుడు,ప్రపంచ విప్లవ స్ఫూర్తిప్రధాత లెనిన్ ఆలోచనలు సజీవమని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యాదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి సభ ఆదివారం ఉర్సు గుట్ట లోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో రాచరిక, పెట్టుబడిదారీ, ప్రజాస్వామ్య, కమ్యూనిస్టు వ్యవస్థను పరిశీలిస్తే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే వ్యవస్థ కమ్యూనిస్టు వ్యవస్థ మాత్రమే అన్నారు. పెట్టుబడిదారీ దేశాలలో అనేక సంక్షోభాలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడిన సందర్భంలో కూడా కమ్యూనిస్టు రాజ్యాల్లో ఆ సంక్షోభాలను అధిగమించగలిగిన శక్తి మార్క్సిజం ఇచ్చిందని అన్నారు. మార్క్సిజం ద్వారానే సమసమాజం సాధ్యమవుతుందన్నారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భవిష్యత్తులో కార్మికులు కర్షకులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు అందర్నీ కలుపుకొని పోరాటాల రూపకల్పన చేస్తామని అన్నారు. లెనిన్ చూపిన మార్గంలో పయణించేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ నాయకులు ఆరూరి కుమార్, ఎండి బషీర్, ప్రజా సంఘాల నాయకులు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం సాంబమూర్తి, సీఐటీయూ జిల్లా నాయకులు ఇనుముల శ్రీను, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య పాల్గొన్నారు.

నర్సంపేట : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ విప్లవ స్ఫూర్తిప్రధాత లెనిన్ ఆలోచనలు సజీవమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో లెనిన్ 100వ వర్ధంతి నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవ నిర్మాత లెనిన్ అని కొనియాడారు. ప్రపంచ గమనానికి సోషలిజమే ప్రత్యామ్నాయం అన్నారు. అక్టోబర్ విప్లవం కార్మిక కర్షక ఐక్యత పునాదిపై నిర్మించారని తెలిపారు. మార్క్సిజాన్ని అన్వేషిస్తూ లెనిన్ నుండి నేటి తరం యువత పుణికిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు కలకోటి అనిల్, వజ్జంతి విజయ,బిట్ర స్వప్న, జగన్నాథం కార్తీక్, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి, గణిపాక ఇందిరా, విలియం కేరి,యాకలక్ష్మి, నరసింహా రాములు, వెంకన్న, పైసా గణేష్ పాల్గొన్నారు.

కొంకపాకలో మజీద్ ప్రారంభం

నవతెలంగాణ - పర్వతగిరి



మండలం లోని కొంకపాక గ్రామంలో జిల్లా ముస్లిం మతపెద్దల సహకారంతో నిర్మించిన నూతన జామ్ మజీద్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్కాల రమేష్, యంపిటీసీ కర్మిళ్ళ మోహనరావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, మండల మైనారిటీ నాయకులు షేక్ మహ్మద్ అలీ, గౌస్ పాషా, మజీద్ కమిటీ అధ్యక్షుడు అబూబకర్, మోయిన్ పాషా, మహబూబలీ, సలీం,అజహర్ గ్రామ పెద్దలు, కులపెద్దలు,మహిళలు పాల్గొన్నారు. మజీద్ నిర్మాణానికి కులపెద్దలు ఇచ్చిన నిధులే కాకుండా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రహరీ గోడ, ఇతర నిర్మాణ ఖర్చులకు మంజూరైన రూ.5లక్షల ప్రొసీడింగ్ కాపీని ఇచ్చారని అధ్యక్షులు అబూబకర్ తెలిపారు. మజీద్‌లో ప్రార్థన అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు.

'సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి'

నవతెలంగాణ - మట్టేవాడ



ఎన్‌హెచ్‌ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎన్‌హెచ్‌ఎం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. ఆదివారం హరిత కాకతీయ హెూటల్‌లో జరిగిన వరంగల్ పార్లమెంటరీ సన్నాహక సమా వేశానికి సీపీఐ రాష్ట్ర కార్యాదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు హాజరు కాగా ఆయనకు విన్నవించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగు లందరికీ 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల నూతన క్యాలెండర్ 2024 ఆవిష్క రించారు. ఎమ్మెల్యే కూనంనేని స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు నూర సంపత్ కుమార్, సీహెచ్ పృథ్విరాజ్, వరంగల్ జిల్లా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ నూకల అంజయ్య, భూపాలపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఓ సందీప్ కుమార్, సాంబయ్య, ఎన్ హెచ్ఎం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



కొండా సురేఖ ప్రత్యేక మొక్కులు

నవతెలంగాణ - గీసుగొండ

మండల కేంద్రంలోని కోటగండి మైసమ్మ మొక్కులో భాగంగా ఆదివారం పర్యాటక,అటవీ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ - మురళీధర్ రావు కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావ్య రథం భరత్, నల్గొండ రమేష్, బొల్లం శివ, బండి రాజు, గోపాల్, దాడి శివ, అశోక్, అనుముల రాజు, పేర్ల శ్రావణ్, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ నీటి సౌకర్యం కోసం ఏల్లుగర్ స్టేషన్ ప్రజల వినతి

నవతెలంగాణ-సంగెం



తీగరాజుపల్లి ఎస్సారెస్పి కెనాల్ నుండి తిమ్మాపురం చెరువుకు నీళ్ల వచ్చే క్రమంలో తిమ్మాపురం చెరువు నుండి ఏల్లుగర్ స్టేషన్ పాలెం చెరువుకు కాలువ తీపిస్తే వందల ఎకరాల వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యం కలుగుతుందని ఎల్లుగర్ స్టేషన్ ప్రజలు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి వినతి పత్రం అందించి వారు మాట్లాడారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇరిగేషన్ ఈఈకి సిఫారసు చేసి గ్రామ రైతులకు నీటి సౌకర్యం అందే విధంగా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రమేష్, రైతులు రమేష్, రాజేందర్, చందు,పుల్ సింగ్, ప్రవీణ్ కుమార్, చందులాల్, భద్రమ్మ రాజు, గోవర్ధన్, శివ, సుమన్, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మట్ట కుమారస్వామికి పలువురి పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల యాధవ సంఘం అధ్యక్షులు మట్ట కుమార్ స్వామి కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమం లో ఆయనను ఆదివారం మండలంలోని పలువురు నాయకులు రతన్‌రావు, బీలు నాయక్, రాఘవులు, శ్రీనివాస్ యాదవ్, దుర్గేష్, జంగిలి బాబు, శ్రీను గౌడ్ తదితరులు పరామర్శించి ఆయనకు ధైర్యం చెప్పారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- తహసీల్దార్ టి వెంకటస్వామి
- ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు

నవతెలంగాణ - పర్వతగిరి



క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అని స్థానిక తహసీల్దార్ టి వెంకటస్వామి, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో లయన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో కుడికాల మల్లేశం మెమోరి యల్ ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షతన జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు రాయల్ కింగ్స్ జట్టుకు మొదటి బహుమతిని వారు అందజే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దిలీప్ రాజ్, సర్పంచ్ గటిక సుష్మ మహేష్, ఉపసర్పంచ్ దర్శోజ్ దేవేందర్, ఎంపిటిసి ముద్రబోయిన సుభాషిణి, హితకారిణి సేవా సంఘం చింత నెక్కొండ బ్రాంచ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య, లయన్ స్టార్ యూత్ కమిటీ ఆర్గనైజర్ మామిండ్ల రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కివి పాఠశాలలో.....

'అయోధ్య రామ మందిరం' నమూనా రంగవల్లిక

నవతెలంగాణ - మట్టెవాడ



అయోధ్య శ్రీరాముని బాల రాముని ప్రతిష్టాపనను పురస్కరించుకొని కివి పాఠశాలలో ఆదివారం 9వ తరగతి విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు రంగవల్లులతో అయోధ్య రామ, సీత సహితరామ మందిరం నమూనా వేసి ఆకట్టుకున్నారు. బాల రాముని ప్రతిష్టాపనకు ముందు రంగురంగుల వల్లులతో అయోధ్య రామ మందిర నమూనాను వేసి కివీ పాఠశాల తరఫున ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్న దేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజని పాల్గొని విద్యార్థులకు రామ మందిర విశిష్టను వివరించారు. కార్యక్రమంలో రంగ వల్లులను వేసిన ఉపద్యాయినులు స్వాతి, రంజిత, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ విద్యార్థి నాయకుడికి మాజీ ఎంపీ పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు పెద్దమ్మ రమేష్‌ను ఆదివారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెద్దమ్మ రమేష్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా ఆయన అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పాడు. ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, నాయకులు గుండవేని మురళి కృష్ణ, ఉచిత తిరుపతి, అమిత్ తదితరులున్నారు.

నవతెలంగాణ

2

హనుమకొండ

సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

నూతన ఆసుపత్రి ప్రారంభం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట ఫాతిమానగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాతిమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఫాతిమానగర్‌లో ఫాతిమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఆసుపత్రి యాజమాన్యం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులు కట్ల మనోజ్ రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, తక్కెళ్ళపల్లి సాగరిక రావు, గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారం డివిజన్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గత పాలకులు భీమారం బస్టాండు నుంచి చింతగట్టు వరకు రూ.4 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి అసంపూర్తిగా నిలిపివేసారని తెలిపారు. అలాగే భీమారం బొడ్రాయి నుంచి భీమారం బస్టాండు వరకు, బొడ్రాయి నుంచి చర్చి వరకు కంకర మెటల్ పోసి వదిలేసారని తెలిపారు. దీంతో ఆయా రహదారుల మీదుగా ప్రయాణం చేస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా గౌడ కమ్యూనిటీ హాల్ వెనక ఉన్న సాయిగణేష్ కాలనీ, ఎస్సీ కాలనీలలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తక్షణమే గుర్తించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకొని మిగిలి పోయిన పనులను పూర్తి చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఆకుల కుమార్, గడ్డం శివరాం, రాజేశ్వర్‌రావు, రమేష్, తదితరులున్నారు.

సొంత గూటికి పీఏసీఎస్ డైరెక్టర్ మదన్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



బీఆర్ఎస్ పార్టీలో చేరిన మల్లారెడ్డిపల్లి పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మేడిపల్లి మదన్‌గౌడ్ తిరిగి స్వంత పార్టీ కాంగ్రెస్‌కు చేరుకున్నారు. ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన మదన్‌గౌడ్‌ను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలం అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మన్నె బాబురావు, మాజీ సర్పంచ్‌లు వెల్దండి శ్రీరాం, చిర్ర తిరుపతిగౌడ్, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, అర్వపల్లి బీసీ సెల్ అధ్యక్షుడు కోల సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంచాల కృష్ణ, సూదన్‌పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకారపు రాజు, పొన్నాల రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దు : సీఐ తుమ్మ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి

అనవసరమైన వెబ్‌సైట్‌లు ఓపెన్ చేసి ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి సూచించారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు కాజీపేట ఏసీపీ డెవిడ్ రాజు సూచనలతో ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆదివారం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సోమవారం అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా చాలా మంది గుర్తు తెలియని వ్యక్తులు సోషల్ మీడియాలో చాలా లింక్‌లు పంపి మన అకౌంట్‌లో ఉన్న డబ్బులు కాజేయాలనీ చూస్తున్నారని తెలిపారు. ప్రజలు అప్రమత్తతో ఉండి ఎవరు కూడా గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చిన లింక్ కానీ, వెబ్ సైట్ కాని ఓపెన్ చేయవద్దని సూచించారు. రామ మందిర ప్రారంభోత్సవం అన్నీ ప్రముఖ చానెల్స్, యూట్యూబ్ నందు లైవ్ ప్రోగ్రామ్ ప్రసారం చేస్తునందున అందులో ప్రేక్షకులు వీక్షించవచ్చని తెలిపారు. అనవసరమైన లింక్‌లు ఓపెన్ చేసి మీ వ్యక్తి గత వివరాలు అందించి మీ విలువైన డబ్బులు పోగొట్టుకోకూడదని కోరారు.



రామ మందిర ప్రాణప్రతిష్టను విజయవంతం చేయండి

- కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

అయోధ్యలో సోమవారం జరగనున్న రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో 2001-2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య రామాయణ మందిరానికి జరిగే ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి మద్దతుగా ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం రోజున ప్రజలందరు ఇంట్లోనే ఉండి లైవ్ ప్రసారాల ద్వారా అయోధ్య ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించి పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ బ్యాచ్ అధ్యక్షుడు మ్యాక సుధాకర్ రెడ్డి, పిట్టల చిరంజీవి, హరిశంకర్, శీలం పెద్దిరాజు, కిరణ్ కుమార్, సందీప్, రాజు, కిరణ్, మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

నేడు కారోబార్, బిల్ కలెక్టర్‌ల క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం-2024 సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి వై.యజ్ఞనారాయణ, ఆర్‌కే.నాయుడు ఆధ్వర్యంలో సోమవారం మధ్యహ్నం 12 గంటలకు హరిహరా కళాభవన్ హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతళ్ల సదానందం, జిల్లా అధ్యక్షుడు తగరం శివకుమార్‌లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల కారోబార్, బిల్‌కలెక్టర్లు విధిగా హాజరై క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు మండల సర్వసభ్యసమావేశం

- హాజరుకానున్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కేతపాక సునిత రాజు అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మొట్టమొదటి సారిగా హాజరుకానున్నట్లు ఎంపీడీఓ రామక్రిష్ణ తెలిపారు. వివిధ శాఖల సమీక్షా సమావేశానికి సంబంధిత అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరై సహకరించాలని ఎంపీడీఓ రామక్రిష్ణ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సురేఖ

నవతెలంగాణ-సంగెం

యాదవుల గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ క్యాలెండర్లను ఆదివారం దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కడిదల కట్టస్వామి యాదవ్, వరంగల్ జిల్లా యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లెనిన్ ఆశయ సాధన కోసం విద్యార్థులు ఉద్యమించాలి

- యూఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు మారెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



లెనిన్ ఆశయ సాధన కోసం విద్యార్థులు ఉద్యమించాలని యూఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు మారెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు హనుమకొండ పట్టణ కేంద్రంలో ఉన్న యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలోని మాడిశెట్టి భూమయ్య భవన్లో రాష్ట్ర అధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారెడ్డి వెంకట్ రెడ్డి హాజరైనారు. సమావేశానికి ముందు లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం పీడిత ప్రజల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. తను చనిపోయి వంద సంవత్సరాలు గడిస్తున్న ఆయనను సరిస్తూ స్తున్నామంటే ఆయన ఎంత త్యాగపరుడో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థి యువత ముందుండి నడవాలని పిలుపు నిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చిన మహనీయుడని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను మార్చడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అలాగే ప్రజల హక్కులను కాలరాస్తూ పరిపాలన కొనసాగించడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టే విధంగా లెనిన్ స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలన్నారు. సామాజికవేత్త మాడిశెట్టి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ విద్యా విధానంను వ్యతిరేకిస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యారంగంపై దృష్టి సారించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అలాగే కార్పొరేట్ విద్యా సంస్థల శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అలాగే ప్రైవేట్ యూనివర్సిటీలో దోపిడీపై ప్రత్యేక చట్టాలను రూపొందించి ఉన్నత విద్యా మండలికి హక్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. నూతన ప్రభుత్వం విద్యా వ్యాపారని అరికట్టే విధంగా పనిచేయాలని ప్రభుత్వ విద్యాలయాలను అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక సమీక్ష ఏర్పాటు చేయాలన్నారు. గత పాలకులు చేసిన నిర్లక్ష్యం ఈ ప్రభుత్వం చేయకూడదని హెచ్చరించారు. విద్యను పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందని, దానివల్ల ప్రభుత్వ విద్య కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగా అభివృద్ధి కోసం విద్యార్థులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ముహూర్తాల చందర్రావు, ప్రజాసంఘాల నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బాబు చంద్రశేఖర్, సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్ నాయక్, సంద గణేష్, సునీల్, చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగస్వామి, సందీప్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాకేష్, సతీష్, సందీప్, సురేష్, యశ్వంత్, రాజేష్‌లతోపాటు 13 జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రథమ సోషలిస్టు విప్లవ సారధి లెనిన్ 100వ వర్ధంతి

- నివాళులర్పించిన సీపీఎం నాయకులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రథమ సోషలిస్టు విప్లవ సారధి లెనిన్ 100వ వర్ధంతి ఆదివారం సీపీఎం జిల్లా కార్యాలయం, రాంనగర్ హనుమకొండలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటిసారి ఆకలి, పేదరికం, మతం, జాతి, వర్ణ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని రష్యాలో సాధించిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనకు ప్రతీ కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని బొట్ల చక్రపాణి పిలుపు నిచ్చారు. మార్క్సిజాన్ని రష్యా దేశ పరిస్థితులకు అన్వయించి కార్మిక కర్షక మైత్రిని జోడించి ప్రపంచం మొత్తం పెట్టుబడుదారి సమాజం ఉన్న దేశంలో సోషలిస్ట్ సమాజాన్ని, దోపిడి రహిత సమాజానికి ప్రపంచానికి దిక్సూచిగా నిలబడ్డారని కొనియాడారు. జార్ చక్రవర్తిని చంపబోయి ఉరిశిక్షకు గురయిన తన అన్న అలగ్జాండర్ త్యాగాన్ని గుర్తిస్తూనే, కన్నీళ్ళు తుడుచు కుంటూనే వ్యక్తులను చంపడం ద్వారా వ్యవస్థ మారదు, వ్యవస్థను కూల్చే విప్లవం అవసరం అని చెప్పిన మహనీయుడు లెనిన్ అని అన్నారు. సంవత్సరం పాటు శత వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఎం కేంద్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.ప్రభాకర్ రెడ్డి, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జిల్లా నాయకులు డి.భాను నాయక్, అలకుంట యాకయ్య, టీ.దయసాగర్, దేవేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 62వ డివిజన్ పరిధిలోని రహమత్ నగర్ చోటా మసీద్ ప్రాంతంలో 50 లక్షల కార్పోరేటర్ నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డివిజన్ల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్యయాదవ్, రఫీ, కాజా, ఖుర్షద్, గౌస్, అజీముద్దీన్, హస్గర్, రఫీ, జలీల్, రసీదు, సర్వర్, గౌస్, అత్తర్, జాంగిర్, డాక్టర్ శ్రావణ్, బొంద్యాల్, యాసిన్, చిన్న తదితరులు పాల్గొన్నారు..

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా అంకితభావంతో పనిచేసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌ను ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం, ఎస్సీ వర్గీకరణకు రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ వేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దండు చక్రపాణి, పోలెపాక జనార్దన్, ఇల్లందుల కిషన్, ప్రధాన కార్యదర్శి నలిగింటి నర్సింగం, మైదం సుదర్శన్, మారుమూల ప్రవీణ్, 19వ డివిజన్ అధ్యక్షుడు పులిచెరు ఉపేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్రను ఆధ్యయనం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని, జీవిత పోరాటాలను ప్రతివ్యక్తికి ముఖ్యమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. నెక్కొండలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆదివారం మండల నేతలతో కలిసి సాంబయ్య ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అంశాల కోసం, సామాజిక న్యాయం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహానుబావుడన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, నర్సంపేట డివిజన్ ఇనాచార్జ్ కుమారస్వామి, యాకయ్య, యాకుబ్, శ్యాం సుందర్, రవి, సురేష్, నగేష్, కల్యాణి, భాగ్యలక్ష్మీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో విశ్వ కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహెూత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి సారథ్యంలో విశ్వ కళ్యాణ మహెూత్సవాన్ని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన టవర్ దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా వేదికపై ఈ జనవరి 27న వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీశాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ఆదివారం తెలిపారు. మహెూన్నతమైన ఈ విశ్వ కళ్యాణ మహెూత్సవాన్ని జనవరి 27న దుబాయ్ కాలమానం ప్రకారం ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఓటరు నమోదును పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-సంగెం



మండలంలో రెండవ రోజు నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను సంగెం తహశీల్దార్ జి రాజ్ కుమార్ పర్యవేక్షించారు. ఆయన బిఎల్ఓల దగ్గర ఓటరు నమోదును పరిశీలించి, అందుకు సంబంధించిన అనేక సూచనలను చేశారు. సాధారణ ఓటరు నమోదుతో పాటు, ఎమ్మెల్సీ ఓటు నమోదు విషయములో తీసుకోవలసిన సర్టిఫికేట్లు, గుర్తింపు కార్డుల గురించి వివరించారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడానికి బిఎల్ఓలు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కె.శ్రీనివాస్, సూపర్ వైజర్‌లు కె.కల్పన, జి.శారద, వి.బాలాజీ, కె.రవి పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

అనాథ వృద్ధుడిని అక్కున చేర్చుకున్న సహృదయ అనాథ వృద్ధాశ్రమం

నవతెలంగాణ-సంగెం



మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన కూరపాటి పుల్లయ్య (70) ఇతనికి పెళ్లి కాలేదు. ఇప్పటి వరకు కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వయస్సు మీద పడేకొద్ది ఆరోగ్యం క్షీణించి కూలీ పనులు చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారు. నా అనేవాళ్ళు ఎవరు లేక, పూట గడవడం కూడా కష్టంగా మారీ, అన్నం పెట్టే వారు కూడా లేక, రోడ్ల మీద తిరుగుతూ, చలికి ఇబ్బంది పడుతున్నాడు. ఇది గమనించిన గ్రామ స్థానికులు హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు యాకూబ్‌చోటుకు సమాచారం అందించగా ఆ తాత దీన స్థితిని తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే స్పందించి ఆదివారం రోజున ఆ వృద్ధుడిని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు మహ్మద్ చోటు వచ్చి గ్రామ పెద్దల సమక్షంలో ఆశ్రమానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

యోగా అంటే ఐక్యం అని అర్థం

నవతెలంగాణ-చెన్నారావుపేట

యోగ అంటే ఐక్యమని, అది మనిషిని తాను చేరుకోగల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానం అని శ్రీ పరివార్ యోగాచార్యులు సదానందం బాపూజీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉచిత యోగ సాధన శిబిరం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవ స్థాపించి 25 సంవత్సరములు (సిల్వర్ జూబ్లీ) అడుగిడుతున్నా సందర్భంగా మండల పరిసర ప్రాంత ప్రజలకు 21 రోజులపాటు నిర్వహించే ఉచిత యోగ సాధన శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాగ్రత్త స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, మాజీ ఉపసర్పంచ్ నన్ను మాస కరుణాకర్, ములుక ఐలయ్య, వార్త శోభన్, నవతెలంగాణ శ్రీనివాస్, నమస్తే చారి, సమ్మయ్య, అనిల్, ఎగ్గడి చేరాలు తదితరులు పాల్గొన్నారు.



మల్లికుదుర్ల కాంగ్రెస్ అధ్యక్షులుగా తెల్ల శ్రీకాంత్

నవతెలంగాణ-వేలేరు

మల్లికుదుర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా తెల్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కత్తి సుధాకర్‌లను ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు మండల ఇంచార్జీ మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కమ్మగొని ప్రభాకర్,ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి గురియాల రమణారెడ్డి, యూత్ అధ్యక్షుడిగా మోడం శశికుమార్, ఉపాధ్యక్షుడు రేసు మహేందర్, ప్రధాన కార్యదర్శి తెల రజనీకాంత్, మహిళ అధ్యక్షురాలుగా నాల్లగిరి స్వాతి, మహిళా ప్రధాన కార్యదర్శిగా కుంట స్వరూప, బీసీ సెల్ అధ్యక్షుడిగా బొజ్జ ప్రవీణ్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి సుకూర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బట్టు అంజయ్య, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్మిక విభాగంకు మేక రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలోనాయకులు దేవేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, బాపిరెడ్డి, రామలింగం, నార్ల గిరి ప్రవీణ్ కుమార్, సంపత్, గిరిబాబు, బొజ్జ అశోక్, కుంట రాజు, లింగం పాల్గొన్నారు.



మక్తల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-కాజీపేట

మక్తల్ శాసనసభ్యులు వాకాటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కాజీపేట మెపా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల ప్రతినిధిగా గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిముదిరాజ్‌కి త్వరలో జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి ఇచ్చి సామాజిక న్యాయం పాటించాలని, లేకుంటే ముదిరాజ్‌లకు ప్రభుత్వం పైన ఉన్న నమ్మకం పోతుందన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం చేసి, బిసి కమీషన్ నివేదిక తెప్పించుకుని, రిజర్వేషన్ అంశంను త్వరగా తేల్చాలని,ఎన్నికలలో ఇచ్చినహామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండలాధ్యక్షులు కనుకుంట్ల రవి, ప్రధాన కార్యదర్శి నూనె శివ, హనుమకొండ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుంచు ప్రశాంత్, పొన్న బోయిన లక్ష్మణ్ ప్రసాద్, సింగారపు మహేష్ కుమార్, నీలి రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు శింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి పాల్గొన్నారు.



పద్మశాలీ సంఘం ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో క్యాలండర్ ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ పద్మశాలి భవన్ లో ఈ రోజు భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంధర్భంగా భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో క్యాలండర్‌ను నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సంఘం అధ్యక్షులు మార్కండేయ మందిర నిర్మాణం స్థలం కేటాటించాలని కోరగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మందిర నిర్మాణానికి త్వరలోనే స్థలం కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రమేశ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తౌటమ్ రవీందర్, నల్ల సత్యనారాయణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యరాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరపాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో నేడు అయోధ్య రాముల వారి కళ్యాణ మహెూత్సవంను వైభవంగా నిర్వహించాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పర్వత గిరి బాధ్యులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాములవారి కళ్యాణ ఉత్సవం రాములవారి గుడి వద్ద జరుగుతుందని తెలిపారు. కాగా ఆదివారం రోజు పర్వతగిరిలోని దేవాలయాలను శుద్ధిచేసి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా సోమవారం రోజున రాములవారి గుడి దగ్గర హాజరై విజయవంతం చేయగలరని ట్రస్టు సభ్యులు కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోనికునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు.పదవతరగతి చదివి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మిత్రులందరినీ కలుసుకొని వారికి విద్యా బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న 90 మంది విద్యార్థులకు 30 వేల రూపాయల స్పోర్ట్స్ యూనిఫామ్‌ను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు దేవేందర్, సుధాకర్ రావు, ఉపాధ్యాయులు రాజేందర్, యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లాచారి దాత రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు అజయ్, కృష్ణ, ధనుంజయ్, శైలజ రెడ్డి పాల్గొన్నారు.

నూతన ఎమ్మెల్సీని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత



నవతెలంగాణ-నెల్లికుదురు

నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి ఆయనకు హర్ష వ్యక్తం ప్రకటించినట్లు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ పదవి రావడానికి సహకరించిన పెద్దలకు రుణపడి ఉంటామని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. వారితోపాటు సట్ల యాకయ్య గారె జోసఫ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : శ్రీరాం శ్రీనివాస్

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని, వారి సంక్షేమానికి పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని పార్టీ పట్టణ నాయకులు శ్రీరాం శ్రీనివాస్ అన్నారు. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు12వ వార్డు కాంగ్రెస్ నాయకులు శ్రీరాం శ్రీనివాస్ కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం వార్డుకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాం శ్రీనివాస్ మాట్లాడుతూ తాను కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని చెప్పారు. 12వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులుగా వంగ యుగంధర్, ఉపాధ్యక్షులుగా బోడ రమేష్, రచ్చ సత్యనారాయణ, మంగళంపల్లి ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బొంతపల్లి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పల్ల శ్రీనివాస్, కోడం నరసింహులు,గుర్రం సునీల్, కోశాధికారిగా కాముని సమ్మయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మండల ఇంచార్జి సదానందంకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామయూత్ ఆధ్వర్యంలో లింగాలగణపురం కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన బూడిద సదానందంని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధీకొండ రాజు, ఎనగందుల భాస్కర్, అశోక్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయాల చైర్మన్‌లను యాదవులకు కేటాయించాలి : సిద్ధిరాజ్

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలోని దేవాలయాల చైర్మన్ల పదవులను యాదవులకు కేటాయించాలని అఖిల భారతయాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సిద్ధిరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారంఅఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జనగామ జిల్లా గాయిత్రి పంక్షన్ హాల్లో ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధిరాజు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ జిల్లాలో దేవాలయాలకు చైర్మన్లు యాదవులకే కేటాయించాలని, అలాగే నామినేట్ పదవులు యాదవులకు ఇవ్వాలని కోరారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్సీ టిక్కెట్లు యాదవులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎంపీపీ కళింగ రాజ్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివ రాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాదవ్, శామీర్‌పేట మాజీ సర్పంచ్ బనుక రమాదేవి బిక్షపతి యాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కానిగంటి ముత్తయ్య యాదవ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూర బిక్షపతి యాదవ్, కోశాధికారి బొడ నరేందర్ యాదవ్, విద్యావంతుల జిల్లా అధ్యక్షులు తోటకూర పాండుకృష్ణ యాదవ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మారబొయిన ప్రకాష్ యాదవ్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ యాదవ్, కాసా బాస్కర్ యాదవ్, దండెబోయిన దర్మేందర్ యాదవ్, బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గునిగంటి వెంకటయ్య మృతి చెందగా ఆదివారం దశదిన కర్మలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దీలిప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, నీలం మోహన్, దామెర నాగ రాజు, బత్తిని అశోక్, భీమా రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతి కార్యక్రమాలకు కదిలిరండి

- మండల ఇంచార్జి రెసు సత్తిరెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలోని ప్రయివేట్ స్కూల్స్ అండ్ ప్రభుత్వ స్కూల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నేడు జరిగే సాంస్కృతి కార్యక్రమాలకు హాజరుకావాలని మండల ఇన్చార్జ్ రెసు సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణములో హజారత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గాలో ఉదయం 10 గంటలకు శ్రీరాములవారికి పూజలు, భజనలు, శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా క్లాసికల్ డాన్స్, జానపద నృత్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 3116 షీల్డ్, ద్వితీయ బహుమతి 2116 షీల్డ్, తృతీయ బహుమతి 1116 షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరికి పార్టిసిపేషన్ బహుమతులు అందజేస్తామన్నారు.

ఆసక్తి గలవారు 9948456873 రేసు సతి రెడ్డి, 9949610481-వెంకన్న టీచర్ నుకాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. గణేష్ కమిటీఆర్ ఎస్ ప్లాజా, మరిపెడ (బంగ్లా)(కార్యక్రమంలో పాల్గొనే ప్రతీ ఒక్కరిని మరిపెడ నుండి ఇల్లందు పట్టణానికి బస్సులో తీసుకెళ్తాము, మళ్లీ సాయంత్రం తీసుకొస్తామన్నారు. వారికి భోజన సదుపాయాలు, మీమే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

హనుమాన్ తండా రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టాలి

- ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్



నవతెలంగాణ-జఫర్‌గడ్

నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని పనులు వేగవంతమ య్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు. మండలంలోని తీగారం నుండి హనుమాన్ తండాకు వెళ్ళే రహదారి పనులను ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి రోడ్డు పనులను పూర్తి చేయలేక పోవడం వలన తండా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత మూడు నెలల క్రితం కంకర డస్ట్ పోయడం వల్ల వాహనదారులకు తండాప్రజలకు దుమ్ము లేవడం వలన అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. రోడ్డు పనులపై నిర్లక్ష్యం వహిస్తున్న సదరు కాంట్రాక్టర్‌పైన అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డు పనులు వేగవంతం చేయాలని కోరారు. లేని పక్షంలో తండా ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతుందని ప్రజలందరినీ కలుపుకొని ఆందోళనలు చేపడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మలోత్ గణేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో రైతులనుదోచుకుంటున్న గ్రోమోర్, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్స్ నిర్వాహకులపై చర్య తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ యూరియా లాట్ ఇవ్వడంలో వ్యవసాయ శాఖ అధికారులు కమిషన్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తద్వారా యూరియా బస్తా ఒక్కంటికి 266 రూపాయలకు బదులు, 280 రూపాయలకు అమ్ముతూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. యూరియాను సమృద్ధి కేంద్రాల నిర్వాహకులు వసూలు రూ. 280 చేస్తూ బిల్ రిసిప్ట్‌లో రూ.267 రాస్తున్నారని తెలిపారు. ఇటువంటి తప్పుడు పద్ధతులు మానుకోవాలన్నారు. అదేవిధంగా 280 రూపాయలకు విక్రయిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని మండి పడ్డారు. ఒక్కొక్క బస్తాకు 14 రూపాయలు అదనంగా వసూలు చేయడం వల్ల రైతులకు విపరీతమైన భారం పడుతుందని, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పెరగడం వల్ల రైతుల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మార్క్‌ఫెడ్ రాష్ట్ర అధికారులు తక్షణమే స్పందించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సేంద్రీయ వ్యవసాయ పద్ధతితో రైతులకు మేలు

- ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు



నవతెలంగాణ-నెల్లికుదురు

సేంద్రీయ వ్యవసాయ పద్ధతి రైతులకు ఎంతో మేలు అని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, కన్యక పరమేశ్వరీ గోశాల సొసైటీ నిర్వాహకులు అండెం శ్రీధర్, అనూష, అలీ, మధు, సంధ్య అన్నారు. మండల పరిధిలోని కన్యక పరమేశ్వరి గోశాల సొసైటీని ఆదివారం సర్పంచులు పరుపాటి రుక్మిణి వెంకటరెడ్డి, బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, పారిశ్రామికవేత్త వేముల బాబ్జీతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాలలో ఏర్పాటుచేసిన లేక దూడలతో వచ్చినటువంటి పేడతో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు నిర్వహిస్తే అధికంగా దిగుబడి వచ్చి రైతుకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా రైతు అభివృద్ధి చెందుతాడని తెలిపారు. తక్కువ పెట్టుబడుతో ఎక్కువ లాభం వస్తుందని తెలిపారు. ముఖ్య అతిథులను శాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, వారిపల్లి ఉప్పలయ్య, ఆగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ దేవాలయంలో స్వామి వారి కళ్యాణం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో వరంగల్ వాస్తవ్యులు రాయబారపు రఘురాం, రాధిక ఆదివారం శ్రీ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భార్గవాచార్యులు, మురళి కృష్ణమా చార్యులు, ఆలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కె. రాములు రికార్డ్ అసిస్టెంట్ భరత్, మల్లేష్, శంకర్, రమేష్ భక్తులు పాల్గొన్నారు.

యాదవుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఆదివారం యాదవ యూత్ అధ్యక్షుడు చిన్నాల రంజిత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ ఇనుగుర్తి మండలాధ్యక్షులుగా నదునూరి ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా చిన్నాల ప్రశాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవుల హక్కుల కోసం పోరాడ వలసిన అవసరం ప్రతీ ఒక్క యాదవులపై ఉన్నది, యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ఐక్యమత్యంతోనే మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూత్రపు రాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టివైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండ్ల రాకేష్ యాదవ్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు మేకల శేషు, పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు, యూత్ అధ్యక్షుడు రంజిత్, వర్థోలు రమేష్, సురేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

పుడమిరత్న విశిష్ట సేవ అవార్డు అందుకున్న రమేష్



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన బానోత్ రమేష్ ఆదివారం రోజున నల్లగొండ జిల్లాలో పుడమి సాహితీ వేదిక సంస్థ వారు ఐదో వార్షికోత్సవంలో భాగంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ బానోతు రమేష్ సేవారత్న-2024 అవార్డు తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. సంపూర్ణ సురక్ష కేంద్రం జిల్లా మేనేజర్ బానోత్ రమేష్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి ఈ సంస్థ చైర్మన్ చిలుముల బాల్రెడ్డి ఎంపిక చేయటం జరిగిందని, సమాజంలో ఎయిడ్స్ పట్ల సేవా కార్యక్రమాలు చేయుటకు నాకు మరింత బాధ్యతగా పెరిగిందని తెలియజేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి ఇలా సన్మానించడం ద్వారా మరింత ఉత్సాహంతో రెట్టింపుగా పనిచేయడానికి దోహదపడతాయని, ఇవే జీవితంలో గుర్తు ఉంటాయన్నారు.

గుండెపోటుతో కూరగాయల వ్యాపారి మృతి



నవతెలంగాణ-మరిపెడ

పట్టణ కేంద్రంలో కూరగాయల చిరు వ్యాపారి రమణ బోయిన రామస్వామి (58) మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి ప్రతీ ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలో జరిగే సంతకు వస్తారు. మరిపెడ సంతకు తనవెంట తెచ్చుకున్న ఆటో నుండి కూరగాయ బాక్సులు దింపుతుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే కుప్పకూలినట్లు తోటి వ్యాపారస్తులు తెలిపారు. ఆయనకు గతంలో గుండె సర్జరీ జరిగినట్లు తెలిసింది. బరువు పోయడం వల్ల గుండెపోటు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుమారుడు ఆయనను అక్కడి నుంచి స్వగృహానికి తీసుకెళ్లారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.



ప్రభుత్వ వ్యవహారాల సలహాదారునిగా నియామకం పట్ల హర్ష వ్యక్తం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి వ్యవహారాల సలహాదారునిగా నియమకమైన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే మేం నరేందర్ రెడ్డికి హర్ష వ్యక్తం ప్రకటించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయనను హైదరాబాదులో కలుసుకొని బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులుగా నియామకం ఈ ప్రాంత వాసి అవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ మల్లయ్య, సీనియర్ నాయకులు గంజి గోవర్ధన్, సుధాకర్ రెడ్డి, గంట సంజీవరెడ్డి, జూలకంటి సీతారాం రెడ్డి, బైరు అశోక్ గౌడ్, పట్నంశెట్టి శ్రీ పాల్ రెడ్డి, సట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నేబోయిన తిరుపతి

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 11, 12 తేదీలలో ఖమ్మం జిల్లాలో జరగనున్న రెండు రోజుల రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన గోడపత్రిక కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నే బోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్‌లు ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనసూయ సీతక్కలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలలో వృత్తిపరమైన అవగాహన పెంచుకునేందుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇందులో అసమాన సమాజంలో సమానత్వ విద్య సాధ్యా సాధ్యాల పై ప్రొఫెసర్ బుర్రా రమేష్, అంతరాలు లేని విద్య ప్రజల హక్కు-ప్రభుత్వ బాధ్యత అనే అంశంపై టిపిటిఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, ఫాసిజం బుద్ధి జీవుల పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ ఖాసిం, మహిళలు స్థితిగతులు కర్తవ్యాలు అనే అంశంపై చందన చక్రవర్తి, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం అనే అంశంపై ఎస్.వేణుగోపాల్, అంతర్జాతీయ పరిస్థితులు ఫలితాలు ప్రభావాలు అనే అంశం పై పి.ప్రసాద్ ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నటరాజ్, బిల్లా సుబ్బారావు, బెల్లంకొండ రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ బత్తిని శ్రీ రామాంజనేయులు, జిల్లా బాధ్యులు చంద్రగిరి లక్ష్మయ్య,ఈ.కుమారస్వామి, బి. శ్రీదేవి, ఎస్.ముకుంద రెడ్డి, ఏ.శ్రీనివాస్, జి.రమేష్,ఎ ం.అన్నారెడ్డి, భీమల్ల సారయ్య, పి.రమేష్, సతీష్, ప్రకాష్, సుదర్శన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సుబేదారి

టిఎన్జీవోస్ ఐనవోలు యూనిట్ కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ భవన్‌లో యూనిట్ అధ్యక్షులు కూచన హరినాథ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐనవోలు యూనిట్లో గల అన్ని డిపార్ట్మెంట్లలో టీఎన్జీవోస్ యూనియన్ మెంబర్షిప్ పెంచి యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్క సభ్యుడు పాటుపడాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో మనమందరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడదమని సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేద్దామన్నారు. ముఖ్యమంత్రి త్వరలోనే మన సమస్యలన్నీ పరిష్క రిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్య వర్గానికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్, ఐనవోలు యూనిట్ కార్యదర్శి నవీన్, కోశాధికారి వేణు గోపాల్, సభ్యులు వేణుగోపాల్, రఫీ, సుధాకర్, రాజీవ్, సునీత, రజిత, సిద్ధు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, ఇందిరా ప్రియదర్శిని, సారంగపాణి, జిల్లా నాయకులు రాజమౌళి, రాజేష్ ఖన్నా సురేష్, అశోక్, మల్లేశం, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
4
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పెద్దవంగర

కల్లుగీత కార్మిక సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై పిల్లల రాజు చేతుల మీదుగా ఆ సంఘం మండలాధ్యక్షుడు అనపురం రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి యాకయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అనేక మంది కల్లు గీత కార్మికులు ఇటీవల కాలంలో వృత్తి రీత్యా, అనారోగ్యం, రోడ్డు ప్రమాదాల్లో మరణించారని వారి కుటుంబాలకు ఏలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. అర్హులైన గీత కార్మికులందరికీ మోపెడ్లు, బైకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు బాలాజీ, వీరన్న, కల్లు గీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు తాండాల అయోధ్య, నాయకులు మొగులగాని హరీష్, మందపూరి సతీష్, దీకొండ వెంకన్న, కమలాకర్, సత్యనారాయణ, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యాదవ్ మహాసభ మండలాధ్యక్షుడిగా గంగాధర్



నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ యాదవ మహాసభ మండలాధ్యక్షుడిగా బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన గంగాధర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా కేశబోయిన సుభాష్, కూకట్ల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా జిట్టి రమేష్, సహాయ కార్యదర్శిగా వల్లంల బిక్షపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తెలంగాణ యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాసాల సమ్మయ్య,పులుగుల్ల పూర్ణచందర్, కుమారస్వామి,పరమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

మానుకోట మాజీ ఎమ్మెల్యేకు అరుదైన పదవి

- ప్రభుత్వ సలహాదారుడిగా వేం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లికి చెందిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌కి అరుదైన పదవి దక్కింది. తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ హోదాతో కూడిన ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ సెక్రటరీ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. మహబూబాబాద్ శాసనసభ్యులుగా పనిచేసిన వేం నరేందర్ రెడ్డి సౌమ్యుడుగా పేరు ఉంది. 2004 నుంచి 2009 వరకు ఆయన తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో వే నరేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుత పరకాల ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డికి ప్రియ శిష్యుడుగా తెలుగుదేశం పార్టీలో కీర్తిగడించారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో లింవంత్ రెడ్డికి అందుబాటులో ఉంటూ వారి వెంట రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు శాసనసభ నియోజకవర్గ ప్రచార సమావేశాలలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ జోడు యాత్ర నిర్వహణలో తెరవెనుక ఉండి నడిపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్ ఖరారులో రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలు ప్రణాళికలు రచించడంలో రేవంత్ రెడ్డి టీమ్‌లో ప్రధాన వ్యక్తిగా ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, ములుగు, డోర్నకల్, పాలకుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపులో తనదైన శైలిలో వ్యూహ రచన చేసి కార్యకర్తలను ఏకతాటిపై నడిపించారు ఎప్పటికప్పుడుకి జిల్లా నాయకులను అభ్యర్థులను ద్వితీయ శ్రేణి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేయడంలో కీలకంగా వ్యవహరించారు.వేం నరేందర్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు పదవి రావడం పట్ల ఇక్కడికి కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతుంది. రేవంత్ రెడ్డికి ముఖ్య సలహాదారు పదవి రావడం పట్ల మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, డోర్నకల్, మహబూబాబాద్ శాసనసభ్యులు జాటోతు రామచంద్రనాయక్, భూక్య మురళి నాయక్, టిపిసిసి ముఖ్య ఆహ్వానితులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీ బలరాం నాయక్, పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, కాంగ్రెస్ నాయకులు చుక్కలు ఉదయ చందర్ తో పాటు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

గుంటూరు కారం సినిమా డైరెక్టర్ పై కేసు నమోదు చేయాలి

- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న



నవతెలంగాణ-మరిపెడ

గుంటూరు కారం సినిమా డైరెక్టర్ పై కేసు నమోదు చేయాలని సీపీఐసిపిఐ (ఎం) మరిపెడ మండల కార్యదర్శి కామ్రేడ్ దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు ఐవి లెనిన్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి కార్మిక కర్షక కష్టజీవుల దిక్సూస్తులు విప్లవ వీరులు కామ్రేడ్ కారల్ మార్క్స్, లెనిన్‌లు భూస్వామ్య పెట్టుబడుదారి విధానాలకు ప్రత్యామ్నాయంగా కార్మిక కష్టజీవుల రాజ్యం స్థాపన కోసం తన జీవితాలను త్యాగం చేసిన గొప్ప మహనీయులను గుంటూరు కారం సినిమాలో వారిని విలన్‌గా చూపించడం దురదృష్టకరమన్నారు. ఆ సినిమాలో నటించిన విలన్లకు కారల్ మార్క్స్, లెనిన్ పేర్లనుపెట్టి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టులను అవమానించడమేనాన్నరు. మేధావుల ఇమేజ్ తగ్గించడానికి సినీ ఇండస్ట్రీ రంగంలోని కొంతమంది డైరెక్టర్లు ప్రపంచ పెట్టుబడుదారులతో కుమ్మక్క అయ్యారని ఆరోపించారు. ఈ సినిమాని సెన్సార్ బోర్డు పరిశీలించకుండా నిర్లక్ష్యం చేయడం దాని ఆయన తీవ్రంగా ఖండించారు. సెన్సార్ బోర్డు ఇప్పటికైనా గుర్తించి సవరించాలని, లేదా గుంటూరు కారం సినిమాని నిషేధించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలు మొదలవుతాయని అవసరమైతే డైరెక్టర్ల ఇండ్లను ముట్టడిస్తామని వీరన్న హెచ్చరించారు.



ఆలయ నిర్మాణాలకు దాతలు సహకరించాలి

- వెల్లికట్టే సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆలయ నిర్మాణాలకు దాతలు సహకరించాలి అని వెలికట్ట గ్రామ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం గ్రామస్తుల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. మండలానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బొమ్మన బోయిన రాజేందర్ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం నిమిత్తం రూ. 2,01,116 విరాళం అందించారు. అదేవిధంగా వెలికట శివారులో రైస్ మిల్లు నిర్వాహకులు మహమ్మద్ అన్వర్ తండ్రి యాకూబ్ ఒక ముస్లిం సోదరుడై ఉండి కూడా హిందూ దేవాలయానికి తన వంతు సాయంగా రూ. 50 వేల 116, తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన చిదిరాల నవీన్ రూ. 25 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. సర్వశక్తులు కలిగిన ఆంజనేయ ఆలయాన్ని గ్రామంలో నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమానికి అందరూ సహకారం అందించాలని కోరారు. గ్రామానికి చెందిన పలువురు ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళం అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పోసాని రాములు, కోమాళ్ళ దామోదర్ రావు, కుమారస్వామి, వెంకటేశ్వరరావు స్థానికులు పాల్గొన్నారు.

శ్రీ రామ శోభా యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు



నేడు అయోధ్య లో శ్రీ బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, శ్రీ భద్రకాళి మాత ఆలయ కమిటిల ఆధ్వర్యంలో శ్రీరామ శోభా యాత్రను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుజరాతి శివ కుమార్, సంతోష్ శర్మలు తెలిపారు. ఆదివారం శివ కుమార్, సంతోష్‌లు మాట్లాడుతూ పాటి మీద ఆలయంలో అయోధ్యలో జరిగే బాల రామ విగ్రహ ప్రతిష్ఠ ను భక్తులు ప్రత్యక్షంగా విక్షించే విధంగా పెద్ద ఎల్‌సిడి స్క్రీన్‌లను, భజన, తీర్థ ప్రసాదం వితరణ జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవకులు దారం కుమారస్వామి, నాళ్ళ కృష్ణ మూర్తి, సోమయ్య గౌడ్, ఇమ్మడి రాంబాబు, ప్రొద్దుటూరు రుద్రదేవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని పగిడిపల్లి గ్రామంలో ఆదివారం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను నిర్వాహకులు శోభాయాత్రతో ఇంటింటికి వెళ్లి అక్షింతల పంపిణీ చేశారు. అదేవిధంగా ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఇంటికి వెళ్లి నిర్వాహకులు, పండితులు అక్షింతలు పంపిణీ చేశారు. గ్రామస్తులు బాలమల్లు, వెంకన్న, మంగ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకన్న, వెంకన్న, మధు, ఉపేందర్, మల్లేష్, ఉప్పలయ్య శ్రీను, శ్రీకాంత్ అన్నారు.

స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరింపుల కొరకు ఈ నెల 21, 22 తేదీలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, స్థానికంగా ఉన్న పోలింగ్ కేంద్రంలో బీఎల్‌ఓలకు సవరించిన దరఖాస్తు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో కలిసి మహబూబాబాద్ మండలంలోని బేతోల్, మల్యాల, చౌక్ల తండా గ్రామలలోను, కురవి మండలం కురవి, తాళ్లసంకీస గ్రామాలలో సందర్శించి బిఎల్‌ఓల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు, సవరణకు అవసరమైన 6, 7, 8 ఫామ్స్ బూత్ స్థాయి అధికారుల వద్ద లభిస్తాయన్నారు. ఆన్లైన్ ద్వారా యాప్‌లో నమోదు, పెండింగ్ లిస్ట్‌లను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. సాధ్యమైనంత వేగవంతంగా పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీఓలు అలివేలు, నరసింహారావు, మహబూబాబాద్, కురవి తహసీల్దార్‌లు భగవాన్ రెడ్డి, సునీల్ రెడ్డితో పాటు నరేష్ తహసీల్దార్, బిఎల్‌ఓలు తదితరులు ఉన్నారు.

గుంటూరు కారం సినిమాలో విలన్లకు పెట్టిన మహనీయులు

మార్క్స్, లెనిన్‌ల పేర్లను తొలగించాలి

- డైరెక్టర్ త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా కమిటీలు



నవతెలంగాణ-మహబూబాబాద్

గుంటూరు కారం సినిమాలో విలన్లకు పెట్టిన మహనీయులు మార్క్స్, లెనిన్ల పేర్లను తొలగించాలని డైరెక్టర్ త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శిలు కేలోతు సాయికుమార్ భువనగిరి మధు డిమాండ్ చేశారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట గుంటూరుకారం సినిమాలో విలన్‌లకు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ డైరెక్టర్ త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ సినిమా కలెక్షన్స్ కోసం మహనీయుల పేర్లను వాడుకోవడం బుద్ధిమాలిన చర్య అన్నారు. దోపిడీ, పీడన, అణచివేత, అవినీతి, అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అత్యున్నత వర్గ సిద్ధాంతాన్ని మార్క్స్ రచించారని దానిని లెనిన్ మరింత పరిపుష్టం చేసారన్నారు. ప్రపంచంలో అనేక దేశాల్లో వారు రచించిన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ సమసమాజ స్థాపన దిశగా ఆయా దేశాలు పనిచేస్తున్నాయని, ఏదో అలజడి సృష్టించే అంశాలు సినిమాల్లో పెట్టి కలెక్షన్స్ రాబట్టే పని సినిమా డైరెక్టర్లు చేస్తున్నారని, ఈ క్రమంలోనే మార్క్స్, లెనిన్ పేర్లు గుంటూరు కారం సినిమాలో పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. డైరెక్టర్ త్రివిక్రమ్ ఫాసిస్టు భావాజాలాన్ని నరనరాన నింపుకుని ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.గుంటూరుకారం సినిమాలో విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లు తొలగించాలని, త్రివిక్రమ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు గుగులోత్ సూర్య ప్రకాష్, బానోత్ సింహాద్రి, భూక్యా రాజేష్. ఉపేందర్ భాస్కర్, విజయ్, దిలీప్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ కలలు కన్న సోషలిస్ట్ సమాజస్థాపన కోసం పోరాటాలు చేద్దాం

- సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు

కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు





నవతెలంగాణ-తొర్రూరు

లెనిన్ కలలు కన్నా సోషలిస్టు సమ సమాజ స్థాపన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నేత, సమసమాజ స్థాపనే ధ్యేయంగా, సోషలిజంస్థాపన కోసం పాటుబడుతూ ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన కామ్రేడ్ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తొర్రూరు బస్టాండ్ సెంటర్లో లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ లెనిన్ సోషలిజం స్థాపన కోసం ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఒకటి చేసి వాళ్ళ హక్కుల కోసం, సమ సమాజ స్థాపన కోసం, పాటుపడిన వ్యక్తి కమ్యూనిస్టు ఉద్యమ నేత, ప్రపంచ ఉద్యమ నేత కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. చాలా మంది కమ్యూనిజం అయిపోయింది అనుకున్న దశలో ఇవాళ ప్రపంచంలో చాలా దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు విజయం సాధిస్తూ ఉన్నాయన్నారు. అలాగే భారతదేశంలో కూడా కచ్చితంగా భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీల ఏకీకరణ జరిగి మళ్లీ సోషలిజం ధ్యేయంగా పోరాటాలు చేస్తామని, ఏ పేదవాడైతే పెట్టుబడిదారీ వర్గంలో అణగదొక్కబడుతున్నాడో, పేద, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం కచ్చితంగా పని చేస్తామని తమ్మెర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఓమ బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బంధు మహేందర్, ఏఐటీసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ అమరత్వం స్ఫూర్తితో పోరాడుదాం

ఎన్డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

బయ్యారం : ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ అమరత్వం పొంది నూరేళ్లు నిండుతున్న సందర్భంగా ఆయన అమరత్వం స్ఫూర్తితో దేశంలో సామ్రాజ్య వ్యతిరేక విప్లవోద్యమాలను బలోపేతం చేయడానికి కమ్యూనిస్టులు పూనుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ చిత్ర పటానికి పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రసంగిస్తూ..పెట్టుబడిదారీ వ్యవస్థ పతనావస్థకు చేరిందని, సామ్రాజ్యవాద యుగంలో శ్రామిక వర్గ విప్లవోద్యమాలు పురోగమిస్తాయని లెనిన్ చేసిన సూత్రీకరణకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా వర్గ పోరాటాలు పెల్లుబుకుతున్నాయన్నారు. లెనిన్ వందేళ్ల అమరత్వం స్ఫూర్తిగా కమ్యూనిస్టు శ్రేణులు బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. పెట్టుబడిదారీ దుర్గాన్ని కూల్చి సోషలిస్టు సమాజాన్ని స్థాపించుకొన్నప్పుడే వర్గ దోపిడీ అంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ, మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, నాయకులు తుడుం వీరభద్రం, కొదుమూరి నాగేశ్వరరావు, నూతక్కి భూషణ్ రావు, ధారావత్ మంగీలాల్, గుండెబోయిన లింగమల్లు, మెంగు భగవాన్, గుగులోత్ హన్మా, వంగూరి దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఔట్ స్టాండింగ్ లీడర్షిప్ అవార్డు అందుకున్న రవిబాబు



నవతెలంగాణ-బయ్యారం

ఈజీఎస్ ఇండియా వారిచే ఔట్ స్టాండింగ్ లీడర్షిప్ అవార్డును మండలంలోని ఏకలవ్య ప్రిన్సిపాల్ కె.రవిబాబు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్‌ను వైస్ ప్రెసిడెంట్ గీత, ఉపాధ్యాయతర విద్యార్థులు అభినందించారు. ఎటువంటి అవార్డులు సాధించడం వలన వారి పాఠశాలకు మంచి పేరు వస్తుందని, సిబ్బంది అందరూ ఇంకా ఎక్కువ కష్టపడి పనిచేయుటకు పూనుకున్నారు. ఇటువంటి కార్యక్రమం ఈజీఎస్ ఇండియా వారు వివిధ రాష్ట్రాలలో జరుపుతున్నారని, ఈ సందర్భంగా వారిని ప్రోత్సహించినందుకు ఈజీఎస్ ఇండియా వారికి వారి తరపున సిబ్బంది తరపున ధన్యవాదాలు తెలిపారు.



యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ ఎస్సై క్రాంతి కిరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సుతారపు రాజు యాదవ్ ఆ సంఘం మండలాధ్యక్షుడు బొల్లు లింగమూర్తి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల హక్కుల కోసం పోరాడాలన్నారు. యాదవుల అంతా కలిసిమెలిసి ఐక్యమత్యంతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు రాజు యాదవ్, మహబూబాబాద్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు మేకల శేషయాదవ్, యాదవ జిల్లా అధ్యక్షులు స్టూడెంట్ రాకేష్ యాదవ్, మహబూబాబాద్ పట్టణాధ్యక్షులు పెరుగు వేణు యాదవ్, నాగరాజు యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హిందూ భక్తిని చాటుకున్న ముస్లీంలు

- శ్రీరాముడి ఊరేగింపు పల్లకి అందజేత

నవతెలంగాణ-ఇనుగుర్తి

అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయ అర్చకులు టి.కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరాముడి ఊరేగింపు పల్లకిని గ్రామానికి చెందిన రబ్బానీ(లేట్) కుమారులైన ఇలియాస్, ఇంతియాజ్, రియాజ్‌లు తమ స్వంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ పల్లకిని మేము అందజేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని తెలిపారు. అందజేసిన రబ్బానీ కుటుంబాన్ని పూజారి కృష్ణమాచార్యులుతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందిస్తూ మతాల కంటే మానవత్వం గొప్పదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణమాచార్యులు, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, పోతుల సంజీవరెడ్డి, నవనందుల శ్రీనివాస్, బాలాజీ, ఇలియాస్ పదవతరగతి మిత్రులు పొన్నం కవిత, జడల యాకేష్, శ్రీరామ్ చందర్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- సైకాలజిస్టు డాక్టర్ పరికిపండ్ల అశోక్



నవతెలంగాణ-గీసుకొండ

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సైకాలజిస్టు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం గీసుకొండ మండలంలోని వంచనగిరి గ్రామం కస్తూరిబా విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ బిందు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనియమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని,వివరాలకు ఫోన్ నెంబర్ 99893 10141లో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు జ్ఞాపకశక్తి మెలకువలు మానసిక ఆందోళనను అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రజిత, సువర్ణ, కవిత, కృష్ణవేణి, రజితలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ కొంక అశోక్

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. గ్రామాల్లోని ప్రజలు ఎటువంటి అల్లర్లకు గొడవలకు పాల్పడవద్దని అన్నారు. రాత్రి సమయాల్లో ప్రజలు కొందరు గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. గ్రామాల్లోని రహదారులపై గుంపులు గుంపులుగా కూర్చుని మద్యం సేవిస్తూ అల్లర్లకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి ఎలిమెంట్ ధరించాలని వాహనదారులు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని లేనిచో కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

హాస్టల్‌కి వెళ్లి చదవడం ఇష్టం లేకనే...

నవతెలంగాణ-రేగొండ

హాస్టల్‌కి వెళ్లి చదవడం, ఇష్టం లేక మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో రూపురెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ శిరీష జనార్ధన్ల కుమారుడు అభిలాష్ (15) రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చి అనంతరం స్కూలుకు వెళ్లడం ఇష్టం లేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రవికుమార్ తెలిపారు. మతుడు తల్లి శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ రవికుమార్ తెలిపారు.



సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్‌కు ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ ఆదివారం అకాల మతిచెందారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విషయం తెలుసుకుని ప్రభాకర్ మతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మతి జిల్లా జర్నలిస్టులకు తీరని లోటని తెలిపారు. అనంతరం జిల్లా జర్నలిస్టులు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. జిల్లా జర్నలిస్టులు సామంతుల శ్యామ్, సామల శ్రీనివాస్, ఎడ్ల సంతోష్, బెల్లం తిరుపతి, జల్ది రమేష్, మేడారం సమ్మన్న, నరేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవి సంపత్, నర్సయ్య, చంద్రమౌళి, సమ్మయ్య, సాంబయ్య, వంశీ, సుధాకర్, శ్రీనివాస్, రాజేష్, జగన్, చారి, తుల శ్రీనివాస్, మంతెన సమ్మయ్య మహేందర్, జనార్ధన్, తిరుపతి రాజు, సారంగపాణి, మహేందర్, సతీష్, మోహన్, సంపత్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 11న రమాబాయి అంబేద్కర్ జయంతి

- ఏఈడబ్ల్యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఫిబ్రవరి 11న మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో కాళేశ్వరం జోనల్ (ఏవైయు) ఆల్ యూత్ యూనిట్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అధ్యక్షతన, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ సమన్వయంతో బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్టు ఆల్ ఎంప్లాయీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్‌లో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం కషి చేయాలనుకునేవారు, మహనీయుల అభిమానులు మంథని, కాటారం డివిజన్ల నుంచి ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, అంబేద్కర్ వాదులు, విద్యార్థులు, మేధావులు ప్రజలు వందలాదిగా తరలిరావచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రమాబాయి జీవిత చరిత్ర గ్రంధాలను ఉచితంగా అందజేస్తామన్నారు. ఆహ్వాన పత్రాలు ఇంటింటికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల పోచయ్య,కాళేశ్వరం జోనల్ ప్రచార కార్యదర్శి బడికెల కష్ణ,యూత్ ప్రధాన కార్యదర్శి కందుగుల కుమార్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు భోగే చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు కుమార్ పాల్గొన్నారు.

జామ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా గయాస్ ఖాన్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని జామా మస్జిద్ లో ముస్లిం పెద్దలు సమావేశమై జామ మస్జిద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా గయాస్ ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మహమ్మద్ తాజొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సలావుద్దీన్, కోశాధికారిగా మాజీద్,కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ సలీం, మహమ్మద్ కలీం, సయ్యద్ ఖదీర్, ఎండి ముతహర్ ఖాన్, సాదిక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, చాంద్ అహ్మద్ ఖాన్, ముజాహిద్ ఖాన్, సయ్యద్ ఖాసిం, మీర్జా సజ్జాద్ బేగ్, మొహమ్మద్ ముంతాజ్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనం తరం అధ్యక్షుడు గాయాస్ ఖాన్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. మస్జిద్ అభివద్ధికి పాటుపడతామని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1984-85 10వతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి గురువులను సన్మానించారు. తెలుగు ఉపాధ్యాయుడు సాంబమూర్తి పాల్గొని మాట్లాడుతూ.. పట్టుదల, క్రమశిక్షణతో విద్యాబోధన అందించడమే తమ బాధ్యత అన్నారు. తాను ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయునిగా విద్యాబోధన చేయడం పట్ల ఆనంద పడ్డారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళన వేదికపై ఉపాధ్యాయులు అంకమ్మ, సాంబమూర్తి. శంకరయ్య అంకన్న. సత్తన్న రాజేశ్వర్ రావు,దామోదర్ రెడ్డి, అమీద్‌ను సన్మానించి మెమోంటోలు అందజేశారు. గుజ్జెటి శ్రీనివాస్,పోత వెంకటస్వామి, కన్నె చంద్రయ్య గుడాల శ్రీనివాస్, వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,విజయ్ కుమార్, డాక్టర్ హబీబ్, బాలాజీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. హేమలత, సునీత, శ్రీలత, సుశీల, రాజమణి, లక్ష్మి, మసూద్, రాజేష్, అంజద్, మురళీదరస్వామి, రాజునాయక్, బీర్బల్,వడ్లకొండ రాజయ్య. వెంకట్ అడ్వొకెట్, బాలాజీ నాయక్, సూర్యనారాయణ. శ్రీరాములు. రాజబాపు, తదితరులు పాల్గొన్నారు.













మేడారానికి పోటెత్తిన సందర్శకులు

- క్యూలైన్ల ద్వారా దర్శనం..
- మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు
- ముమ్మరంగా పారిశుధ్య పనులు

నవతెలంగాణ- తాడ్వాయి

2024 మేడారం మహాజాతరకు ఇంకా సుమారు నెల సమయం ఉంది. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మహాజాతర తేదీలను ఖరారు చేశారు. కానీ జనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారానికి తరలివస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో లక్షల సంఖ్యలో సందర్శకులు మేడారానికి క్యూ కట్టారు. సమ్మక్క-సారలమ్మనుబ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఒక్కరోజే సుమారు 2లక్షలమంది మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుంచి కూడా ప్రజలు తరలివచ్చి సమ్మక్క-సారలమ్మను దర్శించుకుని బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు దగ్గరుండి దర్శనాలు చేయిస్తున్నారు. మేడారంలో వనదేవతల దర్శనానికి సందర్శకులు పోటెత్తడంతో పూజార్లు, ఎండోమెంట్, పోలీస్ అధికారులు క్యూలైన్ల ద్వారా దర్శనాలు చేయిస్తున్నారు. తొక్కిసలాట జరగకుండా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. క్యూలైన్ల ద్వారా ప్రశాంతంగా దర్శనాలు చేసుకొని వారి వారి ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. ఆదివారం సెలవు కావడంతో వివిధ శాఖల ప్రముఖులు మేడారం వన దేవతలను దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, బయ్యారం సీఐ శివప్రసాద్ అశ్వాపురం సీఐ గద్ద రవీందర్‌లు, సెంట్రల్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ రామ్ కిషన్, హైకోర్టు రిజిస్టార్ శ్యాం కుమార్ తదితరులు వనదేవతలను దర్శించుకున్నారు. మేడారం మహాజాతరకు రెండు నెలల ముందు నుండే సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చి మన దేవతలను దర్శించుకొని విడిది ప్రదేశాలలో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ కవర్లు, కళేబరాలను వదిలివేసి వెళ్తున్నారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆదేశాల మేరకు మేడారం స్థానిక పంచాయతీ కార్యదర్శి కొర్నేబెల్లి సతీష్ దగ్గరుండి ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. సిబ్బందితో, కూలీలతో మేడారం వ్యాప్తంగా చుట్టు పరిసర



ప్రాంతాల్లో నిల్వ ఉన్న పారిశిత్యాన్ని ముమ్మరంగా తొలగించి, బ్లీచింగ్ పౌడర్ ను చలిస్తున్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భూపాలపల్లి

కార్మిక కర్షక మైత్రి నిర్మాత లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో లెనిన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో బందు సాయిలు పాల్గొని మాట్లాడారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ నయా ఉదారవాదం కొత్త యుగంలో నయా ఫాసిస్టు యుద్ధం మతతత్వ, జాతి అహంకార దూరంలో వికత రూపంగా మారాయన్నారు. వీటిని ప్రతిఘటించడానికి ప్రతి దేశంలో కార్మిక కర్షక మైత్రి ఏర్పరచడం, దానిని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. లేనిన మృతదేహాన్ని నేటికీ రష్యా దేశంలో భద్రపరిచినట్టు తెలిపారు. 1917లో జారి చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి జారి చక్రవర్తి పాలన గూర్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించిన నాయకుడు లెనిన్ అన్నారు. కార్మిక రాజ్యాన్ని స్థాపించి సోషలిస్టు రాజ్యాంగ మార్చాడని, రష్యాలో ఆర్థిక అసమానతలు లేకుండా ఉండాలని పోరాడాడని గుర్తు చేశారు. భారత ప్రజలకు లెనిన్ కు ఏమి సంబంధమని బిజెపి ఎమ్మెల్యే



రాజాసింగ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. లెనిన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ గుర్రం దేవేందర్, నాయకులు రమేష్, రాజేందర్ , లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ, కేజీకేఎస్ నిరసన

నవతెలంగాణ - ములుగు



గుంటూరు కారం సినిమాలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిన మార్క్స్, లెనిన్ పేర్లను విలన్ల పాత్రలకు పెట్టి అవమాన పరిచిన అజ్ఞాని త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి వారు మాట్లాడారు. సినిమాలో విలన్స్ కు పెట్టిన మార్క్స్ లెనిన్ పేర్లను తొలగించి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో కోట్లాది మంది ప్రజలకు తిండి, స్వేచ్ఛ, సమానత్వం, మార్క్స్ లెనిన్ పోరాటాల స్ఫూర్తితో అందుతున్నాయని అన్నారు. సెన్సార్ బోర్డు చొరవ తీసుకుని సినిమాలో విలన్స్ పేర్లను తొలగించి త్రివిక్రమ్ శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవితేజ ,స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు : మంత్రి సీతక్క తనయుడు సూర్య

నవతెలంగాణ - ములుగు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు దనసరి సూర్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్ జరిగింది. సూర్య హజరై టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడా స్ఫూర్తితో క్రిడాకారులు ఆడి విజయం సాదించాలని కోరారు. గెలుపు ఓటములు సహజమన్నారు. ములుగు



వర్సస్ దేవగిరిపట్నం మద్య జరిగిన పోటీలో దేవగిరిపట్నం జట్టు విజయం సాదించింది. 25న మంత్రి సీతక్క బహుమతుల ప్రదానం చేయనున్నట్లు నిర్వహకులు ఆదర్శ యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతురావు చందర్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగరవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కుద్బుద్దిన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గందె శీను, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కోటి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి

నవతెలంగాణ- మంగపేట



డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఉన్న పట్టభద్రులు ఓటరుగా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు ఆధార్ కార్డు,డిగ్రీ ప్రోవి జనల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి జిరాక్స్ కాపిలతో పాటు పాస్ ఫోటోలు అవసరం అన్నారు. 2020 నవంబర్ 1 తేది కంటే ముందు డిగ్రీ పాస్ అయి ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ గ్రాడ్యుయేటర్స్ పూర్తి చేసిన వారిని గుర్తించి ఫిబ్రవరి 6వ తేది లోపు ఓటరుగా నమోదు చేసుకొనేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణ య్య జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, ధమేరా సారయ్య, పూజారి సమ్మయ్య, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఆదినా రాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మల్లన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తూకంలో మోసం చేస్తే కేసులు

- ఉమ్మడి భూపాలపల్లి జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శ్రీలత

నవతెలంగాణ -ములుగు

జిల్లా కేంద్రంలో ఉమ్మడి జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్ ఇ శ్రీలత ఆధ్వర్యంలో వివిధ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేసారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం సంత జరుగుతున్న సమయంలో కూరగాయల దుకాణాలు, మాంస విక్రయ దుకాణాలు, చేపల విక్రయ దుకాణాలు, కిరాణా షాపులను తనిఖీలు చేశారు. తూకంలో రాళ్ళు వాడకుండా ఇనుప పౌన్ తూకం బాట్లను వాడాలని, తాసులను చెక్ చేయించుకొని ముద్రలు వేసిన కాంటాలను, బరువులను మాత్రమే వాడాలని వ్యాపారులను హెచ్చరించారు. చేపల విక్రయ దుకాణాలలో తనిఖీలు నిర్వహించగా తక్కువ తూకం ఉన్న తూకం రాళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. కొనుగోలుదారులు సరియైన ధర చెల్లిస్తున్నపుడు సమానమైన విలువ గల తూకం వేయాలని అన్నారు. వ్యాపారులు వాడుతున్న ఇనుప కాంటాలని, ఎలక్ట్రానిక్ కాంటాలను, బరువులను తప్పని సరిగా రెన్యువల్ చేయించుకొని ముద్రలు వేయించుకోవాలని అన్నారు. తూకంలో ఏవైనా



మోసాలు జరుగుతున్నాయా అని వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. తూనికలు కొలతల శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఎంఏ హఫీజ్, ఇతర సిబ్బందితో పాటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య, కోశాధికారి సంగ రంజిత్, సభ్యులు వినియోగదారులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా కోరం రామ్మోహన్ : బానోత్ రవిచందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన కోరం రామ్మోహన్‌ని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఆదివారం యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భముగా రవిచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ అత్యున్నత పదవులు దక్కుతాయని చెప్పి రామ్మోహన్‌కి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి పని చేయాలని కోరారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన మంత్రి దనసరి సీతక్క కి, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్, తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గందే శ్రీను, ములుగు ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, సహకార సంఘ ఉపాధ్యక్షులు మర్రి రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంగోత్ వంశీ, మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ద్వారక పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి ప్రధాన అనుచరుడు కత్తి సంపత్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్ ఆదివారం భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కత్తి సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. 2001 నుండి తెలంగాణ కోసం కొట్లాడి ఎన్నో కేసులతో జైలుకు వెళ్లడం జరిగిందని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పోరాటయోధులకు బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు కరువైందన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరి ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. పేద ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, రాఘవ రెడ్డి పేట గ్రామ ఉపసర్పంచ్ వంగ రాంబాబు, గ్రామ శాఖ





అధ్యక్షుడు కుమార్, ఎక్కటి రాజేందర్ రెడ్డి, చేపూరి రత్నాకర్, హరి ఓం, బందెల రాజేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు వంగ నరేష్, కొయ్యల చిరంజీవి, కిరణ్ రావు, వరికల కష్టారావు, అంబరగొండ బుచ్చయ్య, స్వామి రావు, జంగపల్లి సారయ్య, కట్ల సదయ్య, పెసరు రాజేష్, యశ్వంత్, మహేష్, సదానందం, నవీన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక మెటీరియల్ అందిస్తున్నాం

ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలీశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రత్యేక మెటీరియల్ తయారుచేసి అందిస్తున్నామని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలింపియాడ్,వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఈ నెల 31న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఓ చంద్రశేఖర్, కాంప్లెక్ హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీప్రసన్న ముఖ్య అతిధులుగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసి అభినందించారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.గిరిధర్, కోశాధికారి గోసుకుల వీరన్న, రాష్ట్ర కార్యదర్శి నవనీత్, వివిధ పాఠశాలల నుండి ఆంగ్ల ఉపాధ్యాయులు రమేష్, తిరుపతి, నాగ భవాని, రాజు, నీలిమ, అమలా రెడ్డి, బాలరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రామసభలు

గ్రామసభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక
కొత్త దరఖాస్తులూ స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాలపై మంగవారం మండలంలోని దుబ్బపేట, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో సభలను ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్ తోపాటు పలువురు అధికారులు ప్రారభించారు. నాలుగు పథకాలపై ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి అర్హుల జాబితాను తయారు చేశారు.అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రదర్శింనట్లుగా తెలిపారు. ఈ నెల 26న జరగనున్న గణతంత్ర వేడుకల సందర్భంగా ఈ పథకాలను కలెక్టర్, ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించనున్నారు. మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామ, సభలు నిర్వహించనున్నారు. ఈ పథకాల అర్హుల జాబితాలను గ్రామసభల్లో ఒక్కోటిగా చదివి వినిపిస్తున్నారు. అందులో ఎలాంటి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకుంటారు.నాలుగు పథకాలకు సంబంధించి సిద్ధం చేసిన అర్హుల జాబితాలో పేర్లు లేని.. అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అంతేగాకుండా ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల్లో తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వాటన్నింటిని లిఖిత పూర్వకంగా రికార్డుల్లో పొందుపరుస్తారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే సంబంధిత పథకం అర్హుల జాబితాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదిం చినట్లు ప్రకటిస్తారు.

పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్

టేకుమట్ల : టేకుమట్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల క్రాంతి. దాసరి కుమారస్వామి, కొలుగూరి అనిల్, వంగ శిరీష, మచ్చ సుమతితో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌గౌడ్ పాల్గొన్నారు. లబ్ధిదారుల



తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు,ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయనున్నారని తెలిపారు.సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని సతీష్‌గౌడ్ అన్నారు.

గ్రామసభలు విజయవంతం

టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ స్పెషల్ అధికారి మేరుగు కళ్యాణి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించడం జరిగింది. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలకు సంబంధించి లిస్టులను గ్రామ సభలో ప్రజలందరికీ చదివి వినిపించారు. అభ్యంతరాలను స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఇనగాల సురేష్, అగ్రికల్చర్ విస్తరణ అధికారి, టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.





మహదేవపూర్ : ఈనెల జనవరి 26 నుండి అమలు చేయదలుచుకున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా , కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు మంజూరి పథకాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడానికి మంగళవారం మహదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి, బ్రాహ్మణపల్లి, ఎలికేశ్వరం , ఎనకపల్లి, మద్దులపల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రంలో కూడా దరఖాస్తులు స్వీకరిస్తామని మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో జరిగిన గ్రామసభలలో జిల్లా స్థాయి అధికారి వీరభద్రయ్య, డీఎల్పీఓ, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి మండల స్థాయి అధికారులు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఏపీవో రమేష్ , మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. ఐదు గ్రామపంచాయతీలలో ప్రశాంతంగా గ్రామసభలు నిర్వహించడం జరిగిందని మండల స్పెషల్ అధికారి ఎంపీడీవో తెలిపారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించారు. డీఈవో గా కుమారి భవ్యశ్రీ , హెచ్ఎంగా అభినేశ్వర్‌మణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీఇఓ, హె చ్ఎం, ఉపాధ్యాయుల అనుభవాలను తోటి విద్యార్థులతో పంచు కున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని తెలిసిందన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మెతుకు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు జరుపుల రవీందర్ వెంకటేశ్వర్లు, పల్నాటి సతీష్, గంగిశెట్టి వెంకటేశ్వర్ల కవిత, మనోహర దేవి మేరీ భాయి, సునీల, చంద్రమౌళి, తదితరులు అభినందించారు.



మోడల్ పాఠశాలను ప్యానల్ టీం తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల కళాశాలను మంగళవారం రాష్ట్ర ప్యానల్ టీం తనిఖీ చేసింది. టీం సభ్యులు జి కుమార్. ఎస్ దేవకి, టి రాకేష్, ఎం కుమార్ బృందం టీచర్ల బోధనను, స్కూల్ రికా ర్డ్స్, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పలు సలహాలు సూచనలను అందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు

హనుమాన్ ఆరాధనతోనే...

నవతెలంగాణ-గణపురం

హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగు తాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనే యస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దు నూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు . ప్రపంచ శాంతి కోసం తాము తెలంగాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చేల్పూర్ గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా మంగళవారం ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో కారు నడుపుతున్న గండికోట అఖిల్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. మేడారం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు 100 పడక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి బంధువులను చూసేందుకు వచ్చారు. ఆసుపత్రిలో దింపిన అఖిల్. చేల్పూర్. గ్రామానికి వచ్చాడు. ఆయన పని చూసుకుని భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి పోతున్న క్రమంలో ఆగి ఉన్న లారీకి ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. అందులో ఇరుక్కున్న అఖిల్ ను చుట్టుపక్కల వారు వచ్చి బయ టకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని 108 వాహనంలో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

మల్టీలెవెల్ మార్కెటింగ్

మోసాలను గుర్తించాలి

గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దనీ, మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయన్నారు. వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని సూచించారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, ఆలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసు కట్టు వ్యా పారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగిస్తున్నారని అన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని, ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలనీ, లేదంటే అమాయక ప్రజల డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమని అన్నారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దన్నారు. మోస పూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గాని జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ o918712658154 కు గాని, పోలీసు స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు మంగళవారం పిలిపించి పలిమెల నూతన ఎస్సై జె రమేష్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ వద్దని అన్నారు. శాంతి భద్రతలకి విఘాతం కలిగించొద్దని, సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు.

అక్షయకు జిల్లాలో మొదటి స్థానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి టి అక్షయకు ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో జిల్లా స్థాయి లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరుకాగా మోడల్ పాఠశాల నుండి అక్షయ ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత పొందిందని తెలిపారు. అక్షయను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పేద విద్యార్థులకు వరం గురుకుల పాఠశాలలు

ఎంజెపి పాఠశాల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు.

నవతెలంగాణ-రేగొండ



పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఒక వరమని మహాత్మ జ్యోతిబా పూలే రేగొండ పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ అలబోజు వెంకటేశ్వర్లు మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడుపుతున్న గురుకులాలలో ప్రవేశాలకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లాలలో బాలికలకు లింగాల క్రాస్ రోడ్డు, మైలారం వద్ద రెండు పాఠశాలలు, బాలురకు రేగొండ , మొగుళ్ళపల్లి లో రెండు పాఠశాలలు ఉన్నాయని అన్నారు. వీటిలో ఐదవ తరగతికి ప్రతి పాఠశాలకి 80 సీట్ల చొప్పున సీట్లు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి ఫిబ్రవరి 1 లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఐదవ తరగతిలో ప్రవేశానికై విద్యార్థులు ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతూ ఎస్సీ ఎస్టీ కులాల విద్యార్థులైతే సెప్టెంబరు ఒకటి 2012 నుండి ఆగస్టు 31 2016 లోపు, ఇతర కులాల విద్యార్థులు అయితే సెప్టెంబర్ 1 2014 నుండి ఆగస్టు 31 2016 లోపు పుట్టి ఉండాలని అన్నారు. కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీ దగ్గరలోని మీసేవ సెంటర్ కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనిని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



అంటువ్యాధులపై కళాబృందం అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కళ్యాణి అధ్యక్షతన అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పలిమెల మండలం సర్వాయిపేట గ్రామపంచాయతీ, గ్రామపంచాయతీలో సాంస్కృతిక కళాబృందం సభ్యురాలు శిరీష ఆధ్వర్యంలో మంగళవారం కళా జాత కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రత కీటక జనిత అంటవ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా డెంగ్యూ ఫైలేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. 102 వాహన సేవలు 108 వాహన సేవలను వినియోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మస్నుక్ అలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సంగెం సుశీల గుండె జబ్బుతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తెలిపారు. వెంటనే స్పందించి రూ 3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించారు. కాగా మంజూరైన ఎల్ఓసిని మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చులకు రూ.3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించి తమకు అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు సంగెం సుశీల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటంబాలకు సిరికొండ పరమార్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బీఎస్పీ ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి రత్నం, బిల్లకంటి రమణమ్మలు ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాలను మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పరామర్శించారు. అంతకు ముందు అదే గ్రామానికి బీఆర్ఎస్ నాయకుడు గట్టు రవి తల్లి నర్సమ్మ కాలుకి ఆపరేషన్ అయి బాదపడుతుంటే ఇంటికి వెళ్లి పరమార్శించారు. కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక రాజయ్య, వేరేళ్ళ శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, లింగంపల్లి ప్రభాకర్రావు, తోట సాగర్, కోటి, నేరేళ్ళ చరణ్ గౌడ్, అనవేన రమేష్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాల్కారికి వెళ్లాం : ఈవో మారుతి

నవతెలంగాణ-మహాదేవపూర్

కుంభాభిషేకం నిర్వహణలో భాగంగా శంగేరి పీఠాధిపతులు వారిని ఆహ్వానించుటకు దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశం రీజినల్ జాయింట్ కమీషనర్ ఆధ్వర్యంలో దేవస్థానం అర్చక స్వాములతో కలిసి బళ్లారికి వెళ్లడం జరిగిందని దేవస్థానం ఈవో మారుతి మంగళవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఆ సమయంలో మధుప్రియ గాయనికి సంబంధించిన వారు దేవాలయం బయట ఆవరణలో, గోదావరి నది వద్ద శివరాత్రికి సంబంధించిన భక్తి పాట చిత్రీకరించేందుకు అనుమతి ఇవ్వాలని సెల్ ఫోన్ ద్వారా కోరారు. దేవాలయం బయట గానీ గోదావరి నది వద్ద గాని పాట చిత్రీకరించుటకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ గర్భాలయంలో పాట చిత్రీకరించుటకు వీలులేదని తెలిపామన్నారు. దేవస్థానం కార్యాలయము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ గాయని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి గర్భాలయంలో భక్తి పాట చిత్రీకరించిందన్నారు. దేవస్థానం కార్యాలయము నుండి ఎలాంటి అనుమతి లేకుండా పాట చిత్రీకరించుటకు అవకాశం ఇచ్చిన అర్చక స్వామి ఏ. రామకృష్ణకు నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. సదరు అర్చక స్వామిని, డ్యూటీ సిబ్బందిని విచారించగా దేవాలయంలో పాట చిత్రీకరించిన సమయంలో దేవాలయం తలుపులు వేయడం గానీ, భక్తులను ఇబ్బంది పెట్టి అసౌకర్యానికి గురి చేయడం గాని జరగలేదని ఈవో తెలిపారు.



మహాదేవపూర్ విద్యార్థికి జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పదకొండు మండలాలలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయి ఆంగ్ల భాషలో వ్యాస రచన, డిబేట్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉపన్యాస విభాగంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మహాదేవపూర్ ఆకుతోట అశ్విత 9వ తరగతి విద్యార్థిని జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అనిత, కవిత గైడ్ టీచర్స్‌గా వ్యవహరించారు. విద్యార్థినిని గైడ్ టీచర్స్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-82) నూతన సంవత్సర క్యాలండర్ వరంగల్ నక్కలగుట్ట విద్యుత్ భవన్ లోని టి జి.యన్. పిడి.సియల్ సిఎండి వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్. రవి ,కంపెనీ ప్రధాన కార్యదర్శి, అల్లవుల రాము, ఎన్‌పిడియల్ కంపని కార్యనిర్వాహన అధ్యక్షులు, నాగుల తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎన్ రాజేంద్రప్రసాద్ హుజురబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ సౌమ్య, నాయకులు రామకృష్ణ, నవీన్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు సీఎండీ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు.



ఈవో సిబ్బందిని సస్పెండ్ చేయాలి

ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట అధ్యక్షుడు పీక కిరణ్

నవతెలంగాణ -మహదేవపూర్

కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఒక ప్రైవేట్ సాంగ్స్ చిత్రీకరించడం జరిగిందని, దీనిపై ఆలయ ఈఓ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ కోరారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంగు చిత్రీకరించిన వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని సాంగును నిషేధించాలని డిమాండ్ చేశారు. భక్తులను బయటకు పంపించి చిత్రీకరించడం జరిగింది. గుడి ప్రాంగణంలో భక్తుల మొబైల్ ఫోన్స్ ఇతర వస్తువులను గుడిలోపు పోనీయకుండా బోర్డు పెట్టడం, అయినప్పటికీ గుడి తలుపులు మూసి చిత్రీకరించడం జరిగిందన్నారు. ఆలయ ఈవో సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోఎకుంటే కలిసి వచ్చే అన్ని ప్రజాసంఘాలు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని పీక కిరణ్ హెచ్చరించారు.



అంబేద్కర్ చిత్రపటాలు ఉంచాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈ నెల 26న జరుపుకొనే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలలతో పాటు ఇతర సంస్థల్లో జరుపుకునే వేడుకల్లో తప్పనిసరిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి వేడుకలు జరుపుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ కోరారు.మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 26 తేదీన జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని, ఇందుకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం మహాదేవపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అడప రాజయ్య, ఠాకూర్ విక్రమ్‌సింగ్ కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మహాదేవపూర్ గ్రంథాలయ భవన నిర్మాణంతో పాటు విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంతకుముందు మంత్రి డి శ్రీధర్ బాబు ఐదు లక్షలు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ రూ.5లక్షలు మంజూరు చేశారని, మరో రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. వారి వెంట మెరుగు వెంకటేష్ అంకన్న, ఎల్లయ్య, ఇతర విశ్రాంతి ఉద్యోగస్తులు ఉన్నారు